క్లుప్తంగా

జగనన్న సురక్ష సర్వే చేపట్టండి

ఆర్డీఓ రాజకుమారి



నకరికల్లు: ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చేందుకు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష సర్వే చేపట్టాలని ఆర్డీఓ బి.ఎల్.ఎన్. రాజకుమారి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో బుధవారం సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ జూలై ఒకటి నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. 2023–24 వ్యవసాయ సంవత్సరానికి గాను కౌలు రైతులను గుర్తించి సత్వరమే సీసీఆర్సీ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఓటరు జాబితాలో వందేళ్ల పైబడిన ఓటర్లు, ఇంటి నంబర్ 0–00గా ఉన్న గృహాలను గుర్తించాలని చెప్పారు. సమావేశంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్.సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా పీవీ నరసింహారావు జయంతి



సత్తెనపల్లి: దివంగత మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు జయంతిని పట్టణంలోని బ్రాహ్మణ ఐక్యవేదిక కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జి.శ్రీధర్, అధ్యక్షుడు పెద్దింటి ఫణికృష్ణ, కోశాధికారి అంపిరాయిని రాజశేఖర్, వేద గాయత్రి పురోహిత సంఘ అధ్యక్షుడు కలవకొలను సీతారామశాస్త్రి, బెల్లంకొండ నరసింహారావు, కోనంకి మారుతి, కొండ కావూరి మార్కండేశ్వర శర్మ, విఖానస మండలి అధ్యక్షులు వి.రామకృష్ణమాచార్యులు, జి.అమర్నాథ్, ఎం.అనిల్ పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

ముప్పాళ్ల: రైతాంగ సమస్యలపై ఈనెల 30వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని జిల్లా రైతు సంఘం అధ్య క్షుడు గుంటుపల్లి బాలకృష్ణ కోరారు. రైతాంగ సమస్యలపై మండల కేంద్రమైన ముప్పాళ్ళలో బుధవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తొరటి అమరలింగేశ్వరరావు, సైదాఖాన్, ప్రకాశరావు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి

సత్తెనపల్లి: పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు తహసీల్దార్ ఎస్.సురేష్‌కు వినతి పత్రం అందించారు.

ప్రతి గ్రామ రెవెన్యూ అధికారి లక్ష్యాలను చేరుకోవాలి

సత్తెనపల్లి: ప్రతి గ్రామ రెవెన్యూ అధికారి లక్ష్యాలను చేరుకోవాలని తహసీల్దార్ ఎస్.సురేష్ చెప్పారు. పట్టణంలోని తన కార్యాలయంలో బుధవారం గ్రామ రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటు హక్కు నమోదుపై సూచనలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుబ్బారావు పాల్గొన్నారు.

రేపు 'మేనిఫెస్టో అంటే జగన్' పై చర్చ

సత్తెనపల్లి: పట్టణంలోని వెంకటేశ్వర గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 30న 'మేనిఫెస్టో అంటే జగన్' పై చర్చ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అంబ టి రాంబాబు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ప్రధాన వక్తలుగా శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్, రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు పూల విజయబాబు, రాష్ట్ర మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, కార్యక్రమ నిర్వాహకులు, మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ హాజరవుతారని చెప్పారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

నాదెండ్ల: మండలంలోని ఇర్లపాడు గ్రామంలో ఈనెల 13న అర్ధరాత్రి వ్యక్తిపై దాడి చేసి హతమార్చిన కేసులో నిందితుడు తలమాల వెంకన్నను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై ఆవుల భాస్కర్ తెలిపిన వివరాల మేరకు సంతమాగులూరు మండలం తంగేడుమల్లి గ్రామానికి చెందిన విప్పర్ల వెంకట్రావు (40) గ్రానైట్ కంపెనీలో పనిచేస్తుంటాడు. 20 ఏళ్ల క్రితం నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామానికి చెందిన జయమ్మతో వివాహమైంది. వీరికి ఇరువురు సంతానం. పిల్లల చదువు నిమిత్తం కుటుంబం తరలివచ్చి ఐదేళ్లుగా నివాసం ఉంటూ ఇక్కడి నుండే గ్రానైట్ కంపెనీకి పనికి వెళ్తుంటాడు. అదే కాలనీకి చెందిన ఓ మహిళతో వెంకట్రావుకు వి వాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో సదరు మహిళ భర్త తలమాల వెంకన్న ఈ నెల 13న ఆరుబయట నిద్రిస్తున్న వెంకట్రావుపై రాడ్డుతో విచక్షణా రహితంగా దాడి చేశాడు. దీంతో తీవ్రగాయాలపాలైన వెంకట్రావును కుటుంబ సభ్యు లు, స్థానికులు నరసరావుపేటకు తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతి చెందాడు.

ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- ఏళ్లనాటి డంపింగ్‌యార్డుల సమస్యకు పరిష్కారం
- మున్సిపల్ కౌన్సిల్‌లో మంత్రి అంబటి రాంబాబు



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, పక్కన చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి

సత్తెనపల్లి: ప్రజల ఆరోగ్యంపై చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తోందని, ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకొస్తే తక్షణం చర్యలు తీసుకుంటామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమైన విషయం వాస్తవమేనన్నారు. ఈ సమస్య ఇప్పటికిప్పుడు వచ్చింది కాదని, ప్రణాళికా బద్ధంగా పని చేస్తూ పట్టణంలోని ఒక్కో సమస్యను పరిష్కరిస్తున్నామని వివరించారు. నరసరావుపేట రోడ్డులో ఉన్న ఏళ్ల నాటి డంపింగ్‌యార్డును తొలగించి సుందరంగా తీర్చిదిద్దే పనులు చేపట్టామని వెల్లడించారు. నాగన్నకుంట, వడ్డవల్లి ప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాల్లో అధికారులు పర్యటించి తక్షణ చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణాలను పూర్తి చేసి త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. డ్రెయిన్‌లోని పూడిక తీత పనులను టెండర్ విధానంలోనే చేపడతామని, నామినేషన్ పద్ధతిలో చేయడం లేదని పేర్కొన్నారు. జనసేన కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ ప్రస్తావించిన ప్రశ్నకు సమాధానం చెబుతూ హైవేలపై స్పీడ్ బ్రేకర్‌లు నిర్మాణం చేయటం నిబంధనలకు విరుద్ధమన్నారు. అయినప్పటికీ ప్రమాదాలను నివారించేందుకు మున్సిపల్ కౌన్సిల్ అనుమతితో ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో ఎలాంటి అపోహలు లేవన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే మున్సిపల్ అధి కారులతో కలసి పరిశీలించుకోవచ్చన్నారు.

మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ మాట్లాడుతూ పట్టణంలో జగనన్న భూహక్కు– భూరక్ష పథకంలో భాగంగా సర్వే ప్రక్రియ ప్రారంభమైందని, గృహ యజమానులు వారికి సంబంధించిన డాక్యుమెంట్లను సర్వే బృందం సభ్యులకు అందించి సహకరించాలని కోరారు. సర్వే అనంతరం భూ హక్కు పత్రం ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. ఇకపై సర్వే నంబర్లు ఉండవన్నారు. ఎల్‌పీఎం(ల్యాండ్ పార్సిల్ మ్యాప్)తో కూడిన యూనిక్ ఐడీ నంబర్ ఇస్తామని, నంబరు లేకుంటే భవిష్యత్‌లో అమ్మకం, కొనుగోలు చేసుకోవటం ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. భూయజమానులు రీసర్వేకు సహకరించాలన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందని అర్హులకు కూడా సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం జరుగుతుందన్నారు. అజెండాలోని అన్ని అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా వైఎస్ జగన్ సుపరిపాలన

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- కొత్తపల్లికి చెందిన 30 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన కొత్తపల్లి గ్రామస్తులతో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సుపరిపాలన అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తెలుసునని, వారి పాలనలో భాగస్వాములు కావడం గర్వంగా ఉందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పేర్కొన్నారు. కొత్తపల్లికి చెందిన టీడీపీ మాజీ సర్పంచి మార్కపూడి దేవదానంతో పాటు మరో 30 కుటుంబాల వారు ప్రత్యేక వాహనాలలో బుధవారం గుంటూరు తరలివెళ్లి ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమానికి అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమాన్ని అందించే బాధ్యత గ్రామ సచివాయాలకు అప్పగించినట్లు పేర్కొన్నారు. తద్వారా సత్వరమే సేవలు అందుతున్నట్లు పేర్కొన్నారు. మీరంతా ఏకష్టమొచ్చినా నా వద్దకు రావచ్చని, పరిష్కరించడానికి ఏ సమయంలోనేనైనా సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. 'మేము టీడీపీ వాళ్లమనికూడా చూడకుండా, వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయలేదని తెలిసినా ఎంత మాత్రం వివక్షత చూపకుండా, దళారుల ప్రమేయం లేకుండా వలంటీర్ల ద్వారా మా సమస్యలు తెలుసుకుని మా అర్హతను బట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా మా బ్యాంకు ఖాతాలకు అందజేసిన సీఎం జగన్‌మోహనరెడ్డికే ఈసారి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని' పేర్కొన్నారు. వారందరికి పార్టీ కండువాలుకప్పి ఎమ్మెల్యే శంకరరావు సాదరంగా ఆహ్వానం పలికారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచి మార్కపూడి దేవదానం, కట్టికోట గోవిందరావు, మేదర శ్రీను, మార్కపూడి ముసలయ్య, మార్కపూడి శేషగిరిరావు, యల్లమంద, బైరాగి, చిలుకా సాంబయ్య, చిలుకా మస్తాన్‌రావు, చిలుకా సమాధానం, చిలుకా రాజేష్, చింతపల్లి పద్మారావు, బండి పాలెం నగేష్, గనుపల్లి ప్రకాశం, గనుపల్లి కోటేష్, కొలకలూరి డానియేల్, గనుపల్లి జానేష్, చిలుకా నాగేంద్రమ్మ, మార్కపూడి విమలమ్మ, మార్కపూడి రూతమ్మ, మేదర మరియదాసు, మేదర పరమేశ్వరరావు, చిలుగా గాంధి, చిలుకా వెంకయ్య, చిలుకా రోశయ్య, గొర్రెపాటి సాగర్, గొర్రెపాటి పోతురాజు, చింతపల్లి సురేష్, చింతపల్లి నాగరాజు, చిలుకా ధనలక్ష్మి తదితర కుటుంబాలకు చెందిన వంద మందికి పైగా గ్రామస్తులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరి వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిలుకా చంద్రయ్య, లీడ్ బ్యాంకు డైరెక్టర్ ఎక్కిరాల మురళి, ఎస్సీ నాయకులు సందెపోగు పున్నారావు, అచ్చంపేట సర్పంచి కంబాల వీరబాబు పాల్గొన్నారు.

తొలిఏకాదశి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు



విశేషాలంకారంలో వైకుంఠపురం కొండక్రింద వెంకటేశ్వరుడు

అమరావతి: తొలిఏకాదశి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం తొలి తెలుగువారి పండుగ తొలిఏకాదశిని మండల పరిధిలోని వైకుంఠపురం క్షేత్రంలో ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రతి ఏడాది తొలి ఏకాదశి పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. వేడుకల వివరాలను గ్రామ ఉపసర్పంచి గుబ్బా వెంకటేశ్వరరావు బుధవారం వెల్లడించారు. అమరావతి, తుళ్లూరు, తాడికొండ మండలాల నుంచి భక్తులు వేలాదిగా స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించే అవకాశం ఉందని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మున్నంగి గ్రామానికి చెందిన భక్తులతో కోలాటం, భజన బృందంతో భజన కార్యక్రమం, సుమారు ఐదు వేల మంది భక్తులకు గ్రామస్తుల సహకారంతో అన్నదానానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత ప్రసాదాలతో పాటుగా మజ్జిగ, వాటర్ ప్యాకెట్ల పంపిణీ చేస్తున్నా మని వివరించారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

ముప్పాళ్ల: 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులందరికీ ఓటు హక్కు కల్పించాలని తహసీల్దార్ ఎం.భవానీశంకర్ చెప్పారు. తహసీల్దార్ కార్యాలయంలో బూత్‌లెవల్ అధికారుల సమావేశం బుధవారం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ యువ ఓటర్ల నమోదు చేపట్టాలన్నారు. ఓటు కార్డుకు ఆధార్ అనుసంధానం, వందేళ్ల వయసు దాటిన ఓటర్ల వివరాలు, ట్రాన్స్‌జెండర్ ఓటర్ల వివరాలు సేకరించాలన్నారు. చనిపోయిన వారి వివరాలు సేకరించి వారి ఓట్లను తొలగించాలని కోరారు. అలాగే డబుల్ ఎంట్రీ ఉన్న ఓటర్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. ఎవరైనా ఒకే వ్యక్తి ఎక్కువ మంది ఓటర్ల నమోదు చేసే ప్రక్రియ వంటి అంశాలపై విచారణ చేపట్టాలని, అలా చేపడుతున్న వారి వివరాలు సేకరించే బాధ్యత బీఎల్‌ఓ లపైనే ఉందన్నారు. సమావేశంలో డెప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

మళ్లీ వాయిదా పడిన భూముల కౌలు వేలం

పాటలకు హాజరుకాని పాటదారులు

క్రోసూరు: మండలంలోని గరికపాడు సచివాలయం వద్ద బృగుబంద జగన్నాథస్వామి దేవస్థానం భూము ల కౌలు వేలం రెండోసారి బుధవారం వాయిదా పడింది. 29.18 ఎకరాల భూముల పోలీసు బందోబస్తు మధ్య వేలం నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి రంగిసెట్టి సూర్యనారాయణ ఆధ్వర్యంలో మొత్తం భూమిని 6 భాగాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. మొదటి మూడు బిట్లకు మాత్రమే పాటలు నిర్వహించారు. మిగతా మూడింటికీ పాటదారులు రాకపోవటంతో కొద్దిసేపటి తరువాత వాయిదా వేశారు. ఈవిషయం పైఈఓ వివరిస్తూ పదిరోజుల తరువాత పాట లు ఎప్పుడు, ఎక్కడ నిర్వహించేది ప్రకటిస్తామని తెలిపారు. కౌలు వేలంపాటలు ఉద్రిక్తలు చోటు చేసుకునే అవకాశం ఉన్న దృష్ట్యా పెదకూరపాడు సీఐ వీరాస్వామి, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ ఎస్‌ఐలు పాల్ రవీంద్ర, మణికృష్ణ, అమీర్, పోలీసుసిబ్బంది హాజ రై బందోబస్తు నిర్వహించారు. భూముల వేలంపై గు డిపాడు గ్రామానికి చెందిన పొత్తూరి రామకృష్ణారావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో కౌలు పాటలు నిలుపదల చేయాలంటూ ఆదేశాలు కూడా ఇచ్చారని చెప్పారు. ఎస్సీలకు న్యాయం చేయకుండా దేవదాయశాఖ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని ఆరోపించారు.

నేడు భక్తాంజనేయ స్వామికి 11 రకాల ఫలాలతో అర్చన

సత్తెనపల్లి: పట్టణంలోని మహారాష్ట్ర వీధిలోని భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈనెల 29న సాయంత్రం 6 గంటలకు స్వామికి విశేషాలంకరణ, సహస్ర నాగవల్లి దళ సహిత ఏకాదశ విధ ఫలార్చన (వెయ్యి తమల పాకులతో పాటు 11 రకాల ఫలాలతో అర్చన) సాయంత్రం ఏడు గంటలకు సామూహిక విష్ణు సహస్రనామం, భగవద్గీత పారాయణం జరుగుతుందని చెప్పారు. రాత్రి 8 గంటలకు బ్రహ్మశ్రీ మంచికంటి వెంకటేశ్వరరావు ఆధ్యాత్మిక ఉపన్యాస కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులందరూ దేవాలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు.

పేదలకు చేసిన మేలును గడప గడపకు వివరిస్తున్నాం

- ఎమ్మెల్యే శంకరరావు
- లేమల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం



లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు, ఎంపీ నందిగం సురేష్

అమరావతి: రాష్ట్రం ప్రభుత్వం పేదలకు చేసిన మేలును గడప గడపకు వివరిస్తున్నట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. మండల పరిధిలోని లేమల్లెలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బాపట్ల ఎంపీ నందిగం సురేష్ పాల్గొన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, 14వ మైల్ సెంటర్ వరకు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఇంకా పథకాలు మంజూరు కాకుంటే జగనన్న సురక్ష పథకంలో అవసరమైన సర్టిఫికెట్లు మంజూరుకు అధికారులు రానున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ లేమల్లెలో నాలుగేళ్లలో సంక్షేమం, అభివృద్ధికి రూ.12 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గ ప్రధాన రహదారి అయిన అమరావతి నుంచి బెల్లంకొండ అడ్డరోడ్డు డబుల్‌రోడ్డు నిర్మాణానికి రూ.148 కోట్లతో గురువారం పనుల ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాతయాత్రలో ప్రత్యక్షంగా ప్రజల కష్టాలను చూసి వారి జీవితాలలో మార్పులు తీసుకొచ్చేందుకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డీసీసీ బ్యాంకు డైరెక్టర్ కోట హరిబాబు, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కరుణకుమారి, గ్రామ సర్పంచి ఉగ్గం పున్నమ్మ, ఉపసర్పంచి చిలకా నాగులు ఎంపీటీసీ షేక్ నాగుల్‌మీరా వలి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మంగిశెట్టి శ్రీనివాసరావు, ఎండ్రాయి సర్పంచి నాయుడు రాంబాబు, సచివాలయాల మండల కన్వీనర్ భవిరిశెట్టి హనుమంత రావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎం.కోటేశ్వరరావు, ఆళ్ల శ్రీని వాసరెడ్డి, నిమ్మా విజయసాగర్‌బాబు, చిలకా సాంబయ్య, వీరరాఘవయ్య, యలమందయ్య, దేవసహాయం, వర్ల శ్రీను, సునీల్, శ్రీకాంత్, వెంకట్, సైదావలి, శంకర్, నూకారావు పాల్గొన్నారు.

రైతులకు నాబార్డ్ అండ

శావల్యాపురం: నాబార్డ్ రైతులు నిరంతరం అండగా ఉండటంతో పాటు వారి ఆర్థిక ప్రగతి కోసం కృషి చేస్తుందని నాబార్డ్ డీఎం (మూడు జిల్లాల అధికారి) జి.శరత్ బాబు అన్నారు. బుధవారం స్థానిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకును ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజను ప్రారంభం అయిన నేపథ్యంలో నాబార్డ్ రూ.389 కోట్లు రీఫైనన్స్ నిమిత్తం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులకు మొదట విడతలో మంజూరు చేసినట్లు చెప్పారు. పల్నాడు జిల్లాలో శావల్యాపుర బ్రాంచ్ శాఖ రూ.180 కోట్లు ఆర్థిక లావాదేవీలు కొనసాగించటంతో పాటు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. ఆర్‌బీఐ, నాబార్డు నిబంధనలు ఖాతాదారుల సేవలు రుణాలు రీకవరీ, బ్యాంకు అధికారుల పనితీరు పరిశీలించామన్నారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. నరసరావుపేట రీజనల్ బ్రాంచ్ మేనేజరు చిరుమామిళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ రీజనల్ పరిధిలో 65 బ్రాంచ్‌లు ఉండగా రూ.1,900 కోట్లు డిపాజిట్స్ రూ.3,900 కోట్లు రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. త్వరలో రీజనల్ పరిధిలో మరో ఆరు నూతన శాఖలు ప్రారంభం చేస్తామన్నారు. ఆయనతో పాటు బ్రాంచ్ మేనేజరు ఇలింద్రపర్తి విశ్వనాథ్, రికవరి అధికారి వెంకటరెడ్డి, సహాయ మేనేజరు గుబ్బల సుధీర్, బ్యాంకు అధికారులు ప్రదీప్‌కుమార్, హరణి, నివ్య, మహేష్, సిబ్బంది రామిరెడ్డి పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

నేడు బక్రీద్ సందర్భంగా సామూహిక నమాజ్ కు ఏర్పాట్లు



సత్తెనపల్లిలోని ఈద్గాను పరిశీలిస్తున్న కోఆప్షన్ మెంబర్ మౌలాలి, కమిషనర్ కొలిమి షమ్మి, కమిటీ సభ్యులు

సత్తెనపల్లి: బక్రీద్(ఈదుల్ అజ) త్యాగానికి ప్రతీకగా జరుపుకుంటారు. ముస్లింలకు ఏడాదిలో రెండు ప్రధాన పండుగలు. ఒకటి రంజాన్ కాగా మరొకటి బక్రీద్. ముస్లింలు గురువారం పండుగను ఘనంగా జరుపుకోనున్నారు.

ఈద్గా పరిశీలన.....

సత్తెనపల్లిలో గురువారం ఈదుల్ అజ్ఞ (బక్రీద్) జరుపుకోనున్నట్లు పెద్ద మసీదు కమిటీ, ఈద్గా కమిటీ సభ్యులు తెలిపారు. మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, ఆయా కమిటీలు మున్సిపల్ అధికారులతో కలిసి ఈద్గాను పరిశీలించారు. నిర్ణీత వేళకన్నా అర గంట ముందుగానే ముస్లింలు ఈద్గాలకు చేరుకుని నమాజ్ ఆచరించాలని సూచించారు. మాచర్ల రోడ్డులోని ఈద్గాలో ఉదయం 9.30 గంటలకు నమాజ్ ప్రారంభ మవుతుందన్నారు.

సంయమనంతో జరుపుకోవాలి....

ముస్లింలు బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. ముస్లిం మత పెద్దలతో పట్టణ సీఐ యు.శోభన్‌బాబు సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. పండుగను ప్రశాంత వాతావరణానికి భంగం వాటిల్లకుండా సంయమనంతో జరుపు కోవాలని సూచించారు.

బాలల హక్కులపై తల్లిదండ్రులకు అవగాహన



బాలల హక్కులపై అవగాహన సదస్సులో తల్లులతో పాటు గడ్‌షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు

అమరావతి: స్థానిక గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు బాలల హక్కులపై తల్లులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ డైరెక్టర్ సిస్టర్ విన్నరస్సి మాట్లాడుతూ మానవ హక్కుల బాలల హక్కులని అంటే పెద్దవారికి ఉన్న హక్కులు అన్ని బాలలకు కూడా రాజ్యాంగబద్ధంగా వర్తిస్తాయన్నారు. హక్కులను కాపాడటం మన అందరి బాధ్యత అన్నారు. చైల్డ్ లైన్ టీమ్ మెంబర్ బి.బాబు మాట్లాడుతూ బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం హక్కు రాజ్యాంగబద్ధంగా కల్పించటం జరిగిందన్నారు. . పుట్టిన ప్రతి బిడ్డ ఆరోగ్యంగా పౌష్టికాహారంతో మంచి వాతావరణం తాగునీరు సదుపాయం కల్పించాలని, బాలలపై లైంగిక దాడులు వేధింపులు శారీరక మానసిక హింస జరిగిన వెంటనే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ వ్యవస్థలపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ లక్ష్మణ్, పవన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

నియోజకవర్గ స్పెషల్ అధికారి శ్రీనివాసరెడ్డి



కొండూరులో గ్రామస్తులతో మాట్లాడుతున్న జగనన్న సురక్ష స్పెషల్ అధికారి శ్రీనివాసరెడ్డి

అచ్చంపేట: అర్హత ఉండి ఎవరికైనా సంక్షేమ లబ్ధి అందకపోవడం, సకాలంలో ధ్రువీకరణ పత్రాలు రాకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష పథకం చేపట్టిందని పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్, పెదకూరపాడు నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని కొండూరులో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. అర్హత ఉన్న ఎవరైనా ప్రభుత్వ పథకాలు రానివారు ఉన్నారా అని ఆరా తీశారు. గ్రామ వలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఇళ్లకు వచ్చిన సమస్యలు తెలుసుకుంటున్నారా అని ప్రశ్నించారు. వారి దృష్టికి వచ్చిన సమస్యలకు జూలై ఒకటిన నిర్వహించే గ్రామసభలో పరిష్కారం దొరుకుతుందని, కావలసిన ధ్రువీకరణ పత్రాలను ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తీసుకోవచ్చన్నారు. గ్రామంలో 5రోజులుగా నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేలో ఇప్పటి వరకు మొత్తం 40 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ పి.శివసుబ్రహ్మణ్యం తెలిపారు. వాటిలో ఎక్కువగా సీసీఆర్సీ, ఆధార్ లింక్, పెన్షన్లు, ఇంటి నివేశన స్థలాలు,ఆరోగ్యశ్రీ కార్డులు తదితర దరఖాస్తులు ఉన్నాయన్నారు. వాటిన్నింటి పరిష్కరించడం జరిగిందని, జూలై ఒకటిన జరిగే సమావేశంలో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అదే రోజు మాదిపాడులో కూడా గ్రామసభ జరుగుతుందన్నారు. అక్కడ ఇప్పటి వరకు వివిధ సమస్యలపై 122 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు. వీరి వెంట సత్తెనపల్లి డివిజన్ డవలప్‌మెంట్ అధికారి సుధాకర్, సర్పంచి రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, వీఆర్వో రాజబాబు ఉన్నారు.

బెల్లంకొండలో..

బెల్లంకొండ: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని చేపట్టిందని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కండిపాడు గ్రామంలో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరెడ్డి, సీఎస్ డీటీ గఫార్, మండల సచివాలయ కన్వీనర్ గాదె మిల్లు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ అహ్మద్ పాషా, మండల నాయకుడు చింతారెడ్డి సాయిరెడ్డి, సర్పంచి కంభంపాటి పాప, ఎంపీటీసీ రేగులగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వరి విత్తనాలను రైతులే తయారు చేసుకోవచ్చు

ఏడీఏ హనుమంతరావు



సబ్సిడీపై రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేస్తున్న ఏడీఏ హనుమంతరావు, ఏఓ వెంకటేశ్వర్లు తదితరులు

అచ్చంపేట: గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా రైతులు వారికి అవసరమైన వరి విత్తనాలను వారే తయారు చేసుకోవచ్చని, అందుకు అవసరమైన విత్తనాలకు వ్యవసాయశాఖ 50శాతం సబ్సిడీపై అందజేస్తుందని వ్యవసాయ సహాయ సంచాలకు లు వి.హనుమంతరావు తెలిపారు. మండలంలోని చల్లగరిగలో బుధవారం నిర్వహించిన రైతు అవగాహన సమావేశంలో విత్తనోత్పత్తి పథకంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలను తయారు చేసుకునేందుకు ఒక్కొక్క రైతుకు 25 ఎకరాలకు సరిపోయే బీపీటీ 5204 ఫౌండేషన్ విత్తనాలను 50శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. పంటకాలంలో శాస్త్రవేత్తల బృందం మూడు సార్లు వచ్చి రైతులకు శిక్షణ ఇస్తారన్నారు. పంటలో వచ్చే చీడపీడల గురించి వివరిస్తారన్నారు. పొలం గట్లపై, పత్తిలో అంతర్‌పంటగా కంది సాగు చేసుకోవాలని సూచించారు. కంది పంట విస్తీర్ణపెంచుకోవాలని సూచించారు. కంది విత్తనాలను వ్యవసాయశాఖ ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఓ వెంకటేశ్వర్లు, సర్పంచి పుల్లారావు, వీఏఏ శైలజ పాల్గొన్నారు.

రాజుపాలెంలో..

రాజుపాలెం: పత్తి పంటకు ప్రత్యమ్నాయంగా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి, ఆదాయం, అధిక పోషకాలు ఉన్నటువంటి కంది పంటను సాగు చేయాలని వ్యవసాయాధికారి పి.వెంకటనరసయ్య రైతులకు సూచించారు. మండలంలోని గణపవరం రైతు భరోసా కేంద్రంలో 100 శాతం సబ్సిడీపై కంది ఎల్‌ఆర్‌జీ–52 రకం విత్తనాలను రైతులకు బుధవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, గ్రామ సర్పంచి వి.నాగమల్లేశ్వరరావు, మార్కెట్ యార్డు డైరెక్టర బి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మంచు నందనం పాల్గొన్నారు.

బెల్లంకొండలో..

బెల్లంకొండ: రైతులు పొలం గట్ల మీద నాటుకునేందుకు వందశాతం రాయితీపై ప్రభుత్వం అందించే కంది విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం మండల వ్యవసాయ కార్యాలయంలో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నీ గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలలో రైతులకు కంది విత్తలనాలను అందుబాటులో ఉంచినట్లు ఏఓ కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అహ్మద్‌పాషా, ఎంపీడీఓ వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు భద్రయ్య, మర్రి ప్రసాదరెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.